# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.13-07-2024.

## ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి.రాజశేఖరబాబు ఐ.పి.ఎస్. గారు.

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, ఐ.పి.ఎస్., గారు ది.13.07.2024వ తేదీన ఉదయం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

తొలుత పోలీస్ కమిషనర్ గారు సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం వేదపండితుల వేదమంత్రాలతో ఆశీర్వచనం తీసుకున్న అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

పోలీస్ కమిషనర్ గారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో తన ప్రాధాన్యతలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజల్లో నమ్మకాన్ని భరోసా కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, వినూత్న రీతిలో పోలీసింగ్ నిర్వహిస్తానని, నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం పై దృష్టి పెడతామని, ఫిర్యాది దారుల్లో నమ్మకం కల్గించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని, సిటిజన్ పోర్టల్ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చని, గ్రీవెన్స్ సెల్ ను మరింత పటిష్టం చేస్తానని, మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, అలాగే టెక్నాలజీని కూడా పూర్తిగా వాడుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సీసీ కెమెరాలు పని తీరు ను మెరుగు పరుస్తామని, డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టేందుకు అందరూ సహకరించాలని, ఉమెన్ మిస్సింగ్ కేసులను సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటానని, గంజాయి,డ్రగ్స్ నివారణకు చర్యలు తీసుకుంటామని, డే, నైట్ బీట్స్ మరింత గా పెంచడం జరుగుతుందని, సైబర్ క్రైమ్స్ విషయంలో వినూత్న రీతిలో ముందుకు వెళ్తామని, రోడ్ సేఫ్టీ పై దృష్టి పెట్టడం జరుగుతుందని, సైబర్ నేరాలపట్ల ప్రజలు

అవగాహన కలిగి ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని, సైబర్  నేరముకు గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేయండని, Cybercrime.gov.in పోర్టల్లో బాధితుల పేరు, మెయిలింగ్ అడ్రస్, ఇతర వివరాలను ఫిర్యాదులో పేర్కోవాలి. నేరం ఎలా జరిగిందనే అంశాన్ని రిపోర్టులో పూర్తిగా నమోదు చేయాలని, వీటిపై కమీషనర్ రేట్ పరిదిలో ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందని, కమ్యూనిటీ పోలిసింగ్ అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు అధిరాజ్ సింగ్ ఐ.పి.ఎస్., కె.శ్రీనివాసరావు ఐ.పి.ఎస్., ఏ.బి.టి.ఎస్. ఉదయరాణి ఐ.పి.ఎస్., కె.చక్రవర్తి, ఏ.డి.సి.పి.లు  టి.కనకరాజు, ఎం. కృష్ణ మూర్తి నాయుడు, డి.ప్రసాద్, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.